క్లుప్తంగా

'భగీరథ' నీరు వృథా



పైపులైన్ పగిలి వృథాగా పోతున్న తాగునీరు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రంలో మిషన్ భగిరథ పైపులైన్ పగిలి నీరంతా వృథాగా పోయింది. చౌదరిగూడలో రోడ్డు నిర్మాణానికి తవ్వకాలు చేస్తుండగా పైపులైన్ పగిలి నీళ్ల రోడ్లపైకి వచ్చాయని స్థానికులు తెలిపారు. ఈ విషయం స్థానికులు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో నీటి సరఫరాను నిలిపివేశారు. దీంతో నీటి ప్రవాహం ఆగింది.

అండర్‌పాస్ నిర్మాణ పనుల్లో అలసత్వం

కొత్తూరు: కొత్తూరు పట్టణ సమీపంలోని వై జంక్షన్ కూడలి వద్ద జాతీయ రహదారిపై నిర్మిస్తున్న అండర్‌పాస్ వంతెన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. వంతెన పనులు ప్రారంభమై నాలుగేళ్లు గడుస్తున్నా పూర్తి చేయకపోవడం సరికాదన్నారు. అండర్‌పాస్ పనులు పూర్తయితే జాతీయ రహదారిపై ఉన్న వైజంక్షన్, పెంజర్ల కూడళ్లలో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని వివరించారు. వెంటనే పనులు పూర్తి చేసే విధంగా అధికారులు, పాలకులు కృషి చేయాలని కోరారు. లేని పక్షంలో స్థానికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

గ్రామాల్లో సంప్రదాయ సందడి



గంగిరెద్దుల విన్యాసం

కొందుర్గు: గ్రామాల్లో సంప్రదాయ సందడి మొదలైంది.. కొత్త సంవత్సర ప్రారంభంలో గంగిరెద్దులు సందడి చేశాయి. ఆదివారం జిల్లేడ్ చౌదరిగూడ మండలం చేగిరెడ్డి ఘనాపూర్‌లో గంగిరెద్దుల విన్యాసాలు గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు. నూతన సంవత్సరం సందర్భంగా గ్రామంలో ఇళ్ల ముందు మహిళలు కల్లాపి చల్లి రంగురంగుల ముగ్గులు వేసి అలంకరించడం, గంగిరెద్దుల విన్యాసం శోభాయమానంగా మారింది. గంగిరెద్దుల యజమాని ఎద్దును తన ఛాతీపై నిలిపి ఆడించడం అందరిని ఆకట్టుకుంది. గ్రామస్తులు అతడి ప్రతిభకు తోచిన సహాయం చేశారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం



పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

షాద్‌నగర్: పట్టణంలోని శ్రీ శివమారుతీ గీతా అయ్యప్ప మందిరంలో ఆదివారం పట్టణంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విశ్వనాథ్, సుగుణ దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో అయ్యప్ప భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో డీవీఎస్ స్వామి, భవానీ శంకర్, పుల్లన్నచారి, సుజీవన్, యుగేందర్, యంసానిశ్రీను, పెద్ది రామ్‌మోహన్, అప్పి, భవానీ, సంతోష్, శివకుమార్, దండు వాసు, పట్నం శ్రీను, గోలెపు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బీజేపీ శక్తి కేంద్రం సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్

రాజేంద్రనగర్: నియోజకవర్గంలో బీజేపీ ఎదురు లేని శక్తిగా ఉందని రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు. అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలోని బీజేపీ కార్యాలయంలో జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి సులిగే వెంకటేష్ ఆధ్వర్యంలో శక్తి కేంద్రం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు శక్తి కేంద్రాల సభ్యులు కష్టపడి పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నారగూడెం మల్లారెడ్డి, ఎస్.విజయ్, శ్రీకాంత్‌చారి, శివ, రాజ్‌గౌడ్, సాయివంశీ, మహేష్, సంతు, భరత్, అఖిల్, హరి, రాజు తదితరులున్నారు.

న్యూఇయర్ జోష్.. ఆలయాల్లో రష్



షాబాద్: రేవంత్‌రెడ్డికి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న మధుసూదన్‌రెడ్డి

కొత్త ఆశలతో నూతన సంవత్సరానికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆదివారం షాద్‌నగర్, చేవెళ్ల నియోజకవర్గాల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులను కలసి శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సర ఆరంభం వేడుకలను ఘనంగా నిర్వహించారు. డీజేలను ఏర్పాటు చేసి నృత్యాలు చేశారు. కేకులను కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే పలు దేవాలయాలకు భక్తులు బారులు తీరారు. స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. –సాక్షి, నెట్‌వర్క్



కొత్తూరు: గవర్నర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న నాయకులు



షాద్‌నగర్: మంత్రి నిరంజన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు



చేవెళ్ల: సబితారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



షాద్‌నగర్‌చౌరస్తాలో..



షాబాద్‌లో..



చేవెళ్ల: శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో



మొయినాబాద్‌రూరల్‌లో..

కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకొద్దాం

కొందుర్గు: కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొద్దామని కాంగ్రెస్ షాద్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి వీర్లపల్లి శంకర్ అన్నారు. కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ ఆధ్వర్యంలో కొందుర్గు మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. శంకర్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కష్టపడి పని చేసేవారిని పార్టీ ఎప్పుడు మరిచిపోదని, పార్టీ అభ్యున్నతికి అందరు కలిసి రావాలన్నారు. గ్రామీణ స్థాయిలో పార్టీ పటిష్ఠత కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, కావలిరాజు, నాయకులు బాబర్‌ఖాన్, పురుషోత్తం రెడ్డి, మల్లేష్‌గౌడ్, అమృతయ్య, అనంతయ్య, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

యువత సన్మార్గంలో నడవాలి

అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవియాదవ్

మొయినాబాద్‌రూరల్: నిరుద్యోగ యువతి, యువకులు సన్మార్గంలో నడుచుకున్నప్పుడే కుటుంబ పోషణతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవియాదవ్ పేర్కొన్నారు. హిమాయత్‌నగర్ చౌరస్తాలో హాజీపాషా స్వయం ఉపాధి కోసం ఏర్పాటు చేసుకున్న వేబ్రిడ్జ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రవియాదవ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ఉద్యోగాలు లేవని నిరాశ చెందకుండా సన్మార్గంలో నడిచేందుకు స్వయం ఉపాధి వ్యాపారాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యువత క్రమశిక్షణతో మంచి మార్గంలో నడిచినప్పుడే తమ కుటుంబాలకు ఆర్థికంగా చేదోడు వాదోడుగా తోడ్పడతారని తెలియజేశారు. మారుతున్న కాలానికి, పెరుగుతున్న జనాభాతో అందరికి ఉద్యోగాలు లభించవని, ఉద్యోగాలు లేవని నిరాశ చెందవద్దు అన్నారు. కార్యక్రమంలో పర్వేజ్, ఎండీ ఇబ్రహీం, బిస నర్సింహ్మా, మహేష్, మహేందర్‌యాదవ్, ఇస్మాయిల్, ఇన్నూస్, ఉస్మాన్, ఎండి జుబేర్, యూనిఫ్‌ఖాన్, అజ్జుపటేల్, ఆసీఫ్‌ఖాన్, నాగేష్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రవియాదవ్

భూ పోరాటాలకు సిద్ధంగా ఉండాలి



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

సీపీఐ నాయకుడు రామస్వామి, ప్రభులింగం

చేవెళ్ల: భూ పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పేద ప్రజల కోసం ఈ పోరాటాలు చేయాల్సి ఉంటుందని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వామి, ప్రభులింగంలు అన్నారు. మండలంలోని మల్లారెడ్డిగూడ గ్రామంలో ఆదివారం గ్రామశాఖ కార్యదర్శి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన సీపీఐ పార్టీ 98వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ 1925లో ఏర్పడిందని అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తునే ఉందని చెప్పారు. పేద ప్రజల పార్టీ అంటే సీపీఐ పార్టీగా గుర్తింపు పొందినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్‌గౌడ్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు అంజయ్య, మండలపార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి మక్బుల్, గీత పనివాళ్ల సంఘం మండల ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

క్రీడాపోటీలతో సత్సంబంధాలు

ఎంపీపీ ఎం.విజయలక్ష్మి

చేవెళ్ల: టోర్నమెంట్‌ల నిర్వహణ వల్ల క్రీడాకారుల మధ్య సత్సంబంధాలు ఏర్పడుతాయని ఎంపీపీ విజయలక్ష్మి, జెడ్పీటీసీ మాలతి, ఎస్ఐ ప్రదీప్ కుమార్‌లు అన్నారు. మండల కేంద్రంలోని కేవీఆర్ గ్రౌండ్‌లో గత నెలరోజులుగా జరుగుతున్న కవాడి చంద్రశేఖర్‌రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ పోటీల్లో విజేతగా ఆలూరు జట్టు నిలువగా, రన్నర్‌గా చేవెళ్ల జట్టు నిలి చాయి. ఈ ముగింపు వేడుకల్లో పాల్గొన్న ముఖ్యఅతిథులు విజేతలకు బహుమతులు ప్రదానం చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీ ణ ప్రాంతంలోని యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్‌లు చక్కటి వేదికలుగా నిలుస్తాయని చెప్పారు. వీటిని యువత ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ పోటీల ద్వారా క్రీడాకారులు ఒకరికొకరు పరిచయం కా వడంతో పాటు వారిలో ప్రతిభ పాతాలను నేర్చుకు నే అవకాశం ఉంటుందన్నారు. చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, దళితర త్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్‌లు మాట్లాడు తూ.. పోటీల్లో గెలుపు ఓటమిలు సహజమేనని క్రీడాకారులు గెలుపు ఓటమిలను సమానంగా తీసుకోవాలని చెప్పారు. స్నేహపూరితమైన వాతవారణంలో నెలరోజుల పాటు ఈ టోర్నమెంట్‌లు నిర్వహించడంపై నిర్వాహకులను అభినందించారు. స్నేహితుడి జ్ఞాపకార్థం తోటి స్నేహితులు ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేసి ఎంతో చక్కగా పోటీలు నిర్వ హించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో విజేతకు మొద టి బహుమతిగా 50వేల నగదు, షీల్డు, రన్నర్‌కు 30వేల నగదు, షీల్డును అందజేశారు. అంతేకాకుండా ఈ టోర్నమెంట్ మొత్తంలో ప్రతిభ కనబరి చిన క్రీడాకారులకూ బహుమతులను అందజేశారు. కా ర్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు దే వర సమత, ఉప సర్పంచ్ గంగి యాదయ్య, చంద్రశేఖర్, అశోక్, విఘ్నేశ్‌గౌడ్, నిర్వాహకు లు శ్రీకాంత్‌రెడ్డి, టిల్లు, అశ్విన్, ఖాజా, నవీన్, అమరేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మల్లేశ్, శ్రీరామ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, బాగిరెడ్డి, తిరుపతిరెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, ఎం. రఘుపతిరెడ్డి, అనంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న ముఖ్యఅతిథులు, నిర్వాహకులు

ఘనంగా అయ్యప్ప స్వామి ఊరేగింపు



అయ్యప్ప స్వామి ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు

నందిగామ: స్వామి శరణం..అయ్యప్ప శరణం..అయ్యప్ప శరణం..స్వామి శరణం.. అంటూ స్వాములు అయ్యప్ప ఫొటో చేతబూని పెద్ద ఎత్తున ర్యాలీ తీశారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని మండల పరిధిలోని నర్సప్పగూడలో గురుస్వామి సుదర్శన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్వామి ఫొటోను పట్టుకొని పెద్ద ఎత్తున డోలు వాయిద్యాల మధ్య ఘనంగా ఊరేగించారు. దీంతో అయ్యప్ప నామస్మరణతో గ్రామం మార్మోగింది.



వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ

శంషాబాద్: శంషాబాద్ మాజీ సర్పంచ్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్. గణేష్‌గుప్తా ఆధ్వర్యంలో మహిళామండలి ప్రాంగణంలో ఆదివారం అయ్యప్ప మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. వేలాది మంది అయ్యప్పభక్తుల రాకతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహాపడి పూజలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ వైస్‌చైర్మన్ బండిగోపాల్‌యాదవ్, కౌన్సిలర్లు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్

షాద్‌నగర్: ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని విజయ్‌నగర్ కాలనీలో ఉపాధ్యాయ సేవా వారధి ఆధ్వర్యంలో అన్నపూర్ణాలయంలో రామలింగేశ్వర సహకార సంఘం, కల్పవృక్ష ఫౌండేషన్ సహకారంతో పది రూపాయాలకు భోజనం ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం ఆదివారం జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు తక్కువ ధరకే భోజనాన్ని అందించి వారి ఆకలిని తీర్చేందుకు విశ్రాంత ఉపాధ్యాయులు ముందుకు రావడం హర్షనీయమన్నారు. పేదలకు, వృద్ధులకు, అనాథలకు సేవ చేయడం ఎంతో పుణ్యం లభిస్తుందని అన్నారు. సంపాధించిన దానిలో కొంత మొత్తాన్ని సమాజాభివృద్ధికి ఖర్చు చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ రూ.4500, కొత్తూరు ఎంపీడీఓ దండు శరత్‌చంద్రబాబు తన తండ్రి జనార్దన్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం అన్నదానం కార్యక్రమానికి రూ.12వేలు, పాతూరి బ్రహ్మయ్య రూ.5వేలు విరాళం అందజేయనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో వసంతా సీడ్స్ యజమాని వెంకటేశ్వర్లు, ఆశంబాబు, బుచ్చయ్య, శ్రీశైలంగౌడ్, నాగిళ్ళకుమార్, సుమంత్ పాల్గొన్నా రు.



భోజనం ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న గణేష్

వైకుంఠ ఏకాదశికి భారీ ఏర్పాట్లు

నేడు వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం

మొయినాబాద్‌రూరల్: భక్తుల కోరికలు తీర్చే వేంకటేశ్వర స్వామి ఉత్తర ద్వార దర్శనం వైకుంఠ ఏకాదశి సందర్భంగా కనకమామిడి వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ముస్తాబు చేశారు. మండల పరిధిలోని కనకమామిడి గుట్టపై వెలిసిన భక్తుల ఆరాధ్య దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా భక్తులు జంటనగరాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి గత సంవత్సరం వేల సంఖ్యలో రావడంతో ఈ సంవత్సరం నూతన సంవత్సరం మరుసటి రోజు కావడంతో సోమవారం పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యే అవకాశం ఉంటుందని భక్తుల దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ లక్ష్మీకాంత్‌రెడ్డి, కార్యనిర్వాహకులు బుచ్చిరెడ్డిలు తెలిపారు. సోమవారం ఉదయం 5 గంటలకు శుద్ధ పూజలతో ఈ ఉత్తర ద్వార దర్శనం భక్తులకు దర్శన ప్రసాదం ఉంటుందని తెలియజేశారు.



మొయినాబాద్‌రూరల్: ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు

చేవెళ్లలో ముస్తాబైన ఆలయం

చేవెళ్ల: నేడు వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కోసం చేవెళ్లలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఆదివారం ఆలయ ఎండోమెంట్ అధికారులు, ధర్మకర్తలు ఏర్పాట్లను పరిశీలించారు. సోమవారం ఉదయం 4 గంటలకు అభిషేకంతో ప్రారంభించి ఉదయం 5 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనానికి అనుమతి ఉంటుందని చెప్పారు. 10–30 గంటలకు ఆలయంలో స్వామి వారికి గరుడసేవ ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. అందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ పూజారులు శ్రీకాంత్, శ్రీపాదు, మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు.



చేవెళ్ల: శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయం అందంగా ముస్తాబు చేసిన ధ్వజస్తంభం

ఘనంగా మల్లన్న స్వామి బోనాలు

చేవెళ్ల: భక్తిశ్రద్ధలతో మల్లన్న బోనాల ఉత్సవాలను ప్రొద్దటూరు గ్రామస్తులు ఆదివారం నిర్వహించారు. మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం నుంచి మల్లన్న స్వామి ఆలయం వరకు మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్తుంటే బోనాల ముందు పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పునకాలు యువకుల కేరింతల మధ్య ఉత్సాహంగా సాగాయి. శంకర్‌పల్లి మండలంలోని ప్రొద్దటూరు గ్రామస్తులకు చేవెళ్ల మల్లన్నస్వామికి ప్రతి ఏడాది సంక్రాంతి నెలలో బోనాల ఉత్సవాలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా ప్రొద్దటూరు సర్పంచ్ నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో మల్లన్న బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయన్నే చేవెళ్లకు చేరుకున్న గ్రామస్తులు హనుమాన్ దేవాలయం వద్ద ఉండి వంటవార్పులు, బోనాలు తయారు చేశారు. సాయంత్రం మల్లన్నస్వామి దేవాలయం వరకు ఊరేగింపు చేసి మల్లన్నస్వామికి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ప్రొద్దటూరు గ్రామపెద్దలు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



బోనాలు ఊరేగిస్తున్న మహిళలు